



# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 236 | ఏప్రిల్ 23 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# పైకి మేడిపండు.. తింటే కడుపు పుండు!

## అనేక హోటళ్లలో అత్యంత అపరిశుభ్రంగా వంట గదులు




**మన దునియా,హైదరాబాద్: బ్యూరో ఏప్రిల్ 22**

ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు.. ఇంట్లో గచ్చు శుభ్రం చేసేందుకు వాడే ఎసిటిక్ యాసిడ్.. ఆకట్టుకునే రంగు కోసం పెయింట్స్‌లో వాడే టైటానియం ఆక్సైడ్.. చిక్కదనం వచ్చేందుకు సుద్దపొడి.. నిజమైన వాసన వచ్చేందుకు మార్కెట్లో వృథాగా పడేసే అల్లం, వెల్లుల్లి పొట్టు.. ఇదీ మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్న నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీలో జరుగుతున్న తంతు..అంతులేని కల్తీ కథకు ఇదో ఉదాహరణ మాత్రమే. పిల్లలు తాగే పాలు మొదలు సాయంత్రం సరదాగా తినే సమోసాలు, బిస్కెట్లు, పన్నీర్, ఐస్‌క్రీం..చాక్లెట్..ఇలా ఒకటేమిటి 'కాదేదీ కల్తీకి అనర్హం' అన్నట్లుగా తయారైంది వ్యవహారం. ఇదేదో ఒకట్రెండు హోటళ్లకు పరిమితం అయిందనుకుంటే పొరపాటే. పేరున్న వాటిలోనూ కల్తీ నిత్యకృత్యమైంది. గతంలో పట్టించుకునే వారు లేకపోవడం..అమావాస్యకో..పున్నమికో అన్నట్లు ఆహార కల్తీ విభాగం అధికారులు సోదాలతో హడావుడి చేసి ఊరుకుండిపోతుండటంతో వ్యవహారం గుట్టుగా సాగిపోతూ వచ్చింది. ఆహార కల్తీని అరికట్టే ఉద్దేశంతో సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పోలీసులు ప్రత్యేకంగా 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ (టీం-హెచ్‌ఫాస్ట్)' పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేయడం..సోదాలు ముమ్మరం చేయడంతో దారుణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రెండు నెలల వ్యవధిలోనే టన్నుల కొద్దీ కల్తీ ఆహారం బయటపడిందంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

(మిగతా 2వ పేజీలో..)

## ఎవరు ఔనన్నా కాదన్నా.. కాళేశ్వరం తెలంగాణకు ప్రాణేశ్వరం: హరీశ్ రావు

**మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 22**

ఎవరెన్ని కుట్రలు చేసినా న్యాయస్థానాల్లో అంతిమంగా ధర్మం జయిస్తుందని, సత్యం నినదిస్తుందని ఈరోజు మరోసారి నిరూపితమైందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పీసీ ఘోష్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రలు బట్టబయలయ్యాయని, రేవంత్ నిజస్వరూపం హైకోర్టు తీర్పుతో తేటతెల్లం



## కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదికను నిలిపివేసిన తెలంగాణ హైకోర్టు

**మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 22**




కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ధర్మాసనం నిలిపివేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్ చట్టబద్ధమేనని న్యాయస్థానం తెలిపింది. అయితే రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పిటిషనర్లు కేసీఆర్, హరీశ్ రావుతో పాటు స్మిత సబర్వాల్,

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతి

**మన దునియా , వాజేడు ఏప్రిల్ 22**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు గారి మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తీవ్ర సంతాన వ్యక్తం చేశారు జూబ్లీహిల్స్ లోని వారి నివాసానికి వెళ్లి



## పహల్గామ్ ఉగ్రదాడి అమరులకు నివాళులర్పించిన సీఎం రేవంత్..

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 22**

హైదరాబాద్: పహల్గామ్ ఉగ్రదాడితో భారతదేశ ఐక్యతను దెబ్బతీయలేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం ఒక్కటిగా నిలుస్తోందన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు నేటితో ఏడాది పూర్తయింది. గతేడాది ఏప్రిల్ 22న పర్యాటకులపై దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులు ఏకంగా 26 మందిని తుపాకులతో కాల్చి చంపారు.ఈ సందర్భంగా అమరులకు సీఎం రేవంత్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## ఎవరు ఔనన్నా కాదన్నా.. కాళేశ్వరం తెలంగాణకు ప్రాణేశ్వరం: హరీశ్ రావు

**(మొదటి పేజీ తరువాయి)**

అయ్యిందంటూ హరీశ్ పోస్ట్ చేశారు.

హరీశ్ రావు ట్వీట్...

'సత్యమేవ జయతే.. ఎవరెన్ని కుట్రలు చేసినా న్యాయస్థానాల్లో అంతిమంగా ధర్మం జయిస్తుందని, సత్యం నినదిస్తుందని ఈరోజు మరోసారి నిరూపితమైంది. ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ నడిపిన విచారణను ఉన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కమిషన్ చేసిన వ్యాఖ్యలు చెల్లవని, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా తీర్పునిచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రలు బట్టబయలయ్యాయి. ప్రజా సమస్యలు పక్కనపెట్టి డ్రామాలు ఆడిన రేవంత్ రెడ్డి నిజస్వరూపం హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది. ఇప్పటికైనా కక్షసాధింపులు, రాజకీయ దుష్ప్రచారం మానేసి వెంటనే రెండు పిల్లర్ల మరమ్మతులు పూర్తి చేసి తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎవరు ఔనన్నా కాదన్నా... ముమ్మాటికీ కాళేశ్వరం తెలంగాణకు ప్రాణేశ్వరం.. జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు..

## పహల్గామ్ ఉగ్రదాడి అమరులకు నివాళులర్పించిన సీఎం రేవంత్..

**(మొదటి పేజీ తరువాయి)**

నివాళులు అర్పించారు. వీరుల త్యాగం దేశానికి శాశ్వత రుణంగా నిలుస్తోందని.. ఉగ్రకుట్రలు ఎప్పటికీ విఫలమవుతూనే ఉంటాయన్నారు. దేశ ప్రజలు అప్రమత్తంగా ఐక్యంగా ఉన్నారన్నారు సీఎం రేవంత్. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో దేశం మెత్తం మీతోనే ఉందంటూ బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ భరోసా ఇచ్చారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ కూడా పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందించారు. బాధిత కుటుంబాలకు దేశం అండగా ఉందన్నారు. దాడికి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకున్నారు. దాడిలో మృతిచెందిన వారిని ఎన్నటికీ మరచిపోలేమని అన్నారు. ఈ బాధ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దుఃఖం, సంకల్పంలో దేశ ప్రజలమంతా ఐక్యంగా నిలబడ్డామని ప్రధాని పేర్కొన్నారు. భారతదేశం ఉగ్రవాదానికి తలొగ్గదని.. వారి హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావన్నారు..

## కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదికను నిలిపివేసిన తెలంగాణ హైకోర్టు

**(మొదటి పేజీ తరువాయి)**

ఎస్కే జోషికి ఊరట లభించినట్లైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందంటూ రాష్ట్ర ప్రభుత్వం 2024 మార్చిలో జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. అయితే ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో మాజీ సీఎం కేసీఆర్, హరీశ్ రావు, స్మిత సబర్వాల్, ఎస్కే జోషి పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానంలో సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఈ పిటిషన్లపై ఏప్రిల్ 8న వాదనలు ముగియగా తీర్పును హైకోర్టు ఈరోజుకు(ఏప్రిల్ 22) వాయిదా వేసింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 6ను సమర్థించిన హైకోర్టు.. జీవో నంబర్ 6ను ఆధారంగా ఏర్పాటైన కమిషన్ నివేదికను అసెంబ్లీలో చర్చ జరగకుండానే మీడియా ముందుకు తీసుకురావడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని పిటిషనర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు తీర్పునిచ్చింది.

హైకోర్టు తీర్పుతో కేసీఆర్‌కు ఊరట: అడ్వకేట్ గండ్రమోహన్ రావు

కాళేశ్వరంపై హైకోర్టు తీర్పుతో కేసీఆర్‌కు ఊరట లభించిందని మాజీ సీఎం అడ్వకేట్ గండ్రమోహన్ రావు తెలిపారు. హైకోర్టు తీర్పుతో కమిషన్ రిపోర్టును చెత్తలో పడేయవచ్చున్నారు. సెక్షన్ 8 కింద విచారణ జరగలేదని చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు సమర్థించిందని తెలిపారు. అయితే కమిషన్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుని సీబీఐ దర్యాప్తు చేయరాదని న్యాయస్థానం చెప్పిందని కేసీఆర్ అడ్వకేట్ గండ్రమోహన్ రావు వెల్లడించారు..

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతి

నాదెండ్ల భాస్కర్ రావు గారి భౌతిక కాయానికి పుష్పగుచ్ఛం వేచి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాదేండ్ల భాస్కర్ రావు శాసన సభ్యుడుగా మంత్రిగా ఎంపీగా జీవితంలో అందించిన సేవలు చిరస్మరణీయమని బట్టి విక్రమార్క పేర్కొన్నారు అనంతరం నాదెండ్ల మనోహర్ మురళీధర్ కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు నాదెండ్ల భాస్కర్ రావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ నాన్నని ఆయన అన్నారు



# పైకి మేడిపండు.. తింటే కడుపు పుండు!

**కాసుల కక్కుర్తి.. నాణ్యత గాలికి..**

ఉరుకుల పరుగుల జీవనంలో నగర వాసుల్లో ఎక్కువమంది బయటి ఆహారంపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఆహ్లాదం కోసమో..అవసరమయ్యో ఏదో ఒక సమయంలో బయటే తింటున్నారు. పుట్టిన రోజు, పెళ్లిరోజు..లేదా పర్వదినాల్లో హోటళ్లలో టేబుల్ బుక్ చేసుకుని కుటుంబమంతా తినడం ఓ ట్రెండ్‌గా మారింది. మరీ ముఖ్యంగా సాయంత్రం సరదాగా పిల్లలను బయటకు తీసుకెళ్లి తినిపించడం చాలామందికి అలవాటుగా మారింది. అందుకే చెట్టు కింద ఇడ్లీ దుకాణం నుంచి ఖరీదైన రెస్టారెంట్ల వరకూ ఎక్కడ చూసినా అడుగుపెట్టడానికి చోటులేనంత రద్దీగా కన్పిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో ఆహార పరిశ్రమ రూ.వందల కోట్లకు చేరుకుంది. ఇదే సమయంలో కొందరు హోటళ్ల నిర్వాహకులు అత్యాశతో నాణ్యతను గాలికొదిలేస్తున్నారు. 'పైన రంగులు చల్లితే చాలు..ఎలా ఉన్నా తినేస్తారులే' అన్న ధీమాతో కల్తీ వస్తువులు వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పరోక్షంగా ఆసుపత్రులకు రోగులను పంపించే వనరులుగా మారుతున్నారు. 'పరిస్థితి ఎంత ఘోరంగా తయారయిందంటే కల్తీ ఆహార పదార్థాల తయారీదారులు ప్రమాదకర రసాయనాలు వాడుతున్నారు. ఇవి కడుపులోకి వెళ్లి తీవ్రమైన అనారోగ్యం తెచ్చిపెడుతున్నాయి' అని తనిఖీ అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**పైకి మేడిపండు.. తింటే కడుపు పుండు!**

హైదరాబాద్ గోషామహల్‌లో సోదాలు చేసినప్పుడు బయటపడిన కుళ్లిన మేక తలలు, కాళ్లు

**కుటీర పరిశ్రమగా..**

నగరం సహా రాష్ట్రవ్యాప్తంగా ఆహార పదార్థాలు సరఫరాచేసే కొందరు కల్తీ వ్యవహారాన్ని కుటీర పరిశ్రమలా, వ్యవస్థీకృతంగా మార్చేశారు. ఉదాహరణకు ఇటీవల హెచ్–ఫాస్ట్ అధికారులు హైదరాబాద్ గోషామహల్ ప్రాంతంలో రెండుసార్లు పెద్దమొత్తంలో మేక తల, కాళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కశ్మీర్ నుంచి సరఫరా అవుతున్నట్లు, దాదాపు నాలుగు నెలలుగా నిల్వ ఉంచినట్లు..పెళ్లిళ్లు, ఇతర వేడుకలకు కేటరింగ్ చేసేవారికి వీటిని అమ్ముతున్నట్లు దర్యాప్తులో తేలింది. వీటిని స్వాధీనం చేసుకున్న తర్వాత వచ్చిన దుర్వాసన భరించలేక అధికారులు ముక్కులు మూసుకున్నారంటే అవి ఏ స్థితిలో ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. ఇదే కాదు ఇటీవల నిర్వహించిన సోదాలలో అనేక ప్రఖ్యాత హోటళ్లలో నెలల తరబడి నిల్వ ఉంచిన చికెన్, మటన్ ఇతర మాంసాహార ఉత్పత్తులు ఉండటాన్ని గుర్తించి హెచ్–ఫాస్ట్ సిబ్బంది నివ్వెరపోయారు.

**అత్యంత అపరిశుభ్రతతో..**

ఇటీవలి కాలంలో అనేక హోటళ్లలో సోదాలు జరిపినప్పుడు అక్కడున్న అపరిశుభ్ర వాతావరణం చూసి పోలీసులు హతాశులయ్యారు. కడగని గిన్నెల్లో వంటలు చేస్తుండటం, వంటగదుల్లో ఈగలు, బొద్దింకలు, బల్లులు తిరుగుతుండటం, వంటచేసే సిబ్బంది కనీస వ్యక్తిగత శుభ్రత పాటించకుండా ఆహార పదార్థాల్లో చేతులు పెడుతుండటం వంటివి ఇందుకు కారణమని సోదాల్లో పాల్గొన్న హెచ్–ఫాస్ట్ సిబ్బంది పేర్కొన్నారు. 'పనీర్ కేంద్రంపై దాడి చేసినప్పుడు అక్కడున్న అపరిశుభ్ర వాతావరణం మమ్మల్ని నివ్వెరపరిచింది. మరుగుదొడ్లను మించిన దారుణమైన గదుల్లో, నేలపైనే పాలిథిన్ కవర్లలో పనీర్ నిల్వ చేయడాన్ని గమనించాం' అని ఓ అధికారి పేర్కొన్నారు.

**పచ్చళ్ల తయారీ కోసం సిద్ధం చేసిన రసాయనాలు**

**రంగులు చూసి మోసపోతే ఆసుపత్రిపాలే**

కల్తీ ఆహార పదార్థాలను ఎక్కువగా హోటళ్లు, కేటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తున్నట్లు హెచ్–ఫాస్ట్ దర్యాప్తులో వెల్లడైంది. ఈ నేపథ్యంలో హోటళ్లలో ఎంత ఎక్కువగా తింటే అంత త్వరగా అనారోగ్యం పాలవుతారనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. 'దైనందిన జీవితంలో భాగమైన టీపొడి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం వంటి వాటినీ నకిలీ పేర్లతో దుకాణాల్లో అమ్ముతున్నారు. వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కల్తీ ఆహార పదార్థాలు తినడం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే ముప్పు ఉంటుంది. ముఖ్యంగా రసాయనాలతో తయారైన పనీర్ వంటివి కాలేయం, కిడ్నీలపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. జీర్ణకోశ వ్యాధులతోపాటు కేన్సర్ ముప్పు పెరగడానికి కూడా ఇవి కారణమవుతాయని' నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**యూరియా, డిటర్జంట్, పామాయిల్‌తో పనీర్**

సికింద్రాబాద్‌లోని ఓ పనీర్ తయారీ కేంద్రంలో జరిపిన సోదాల్లో 5,600 కిలోల కల్తీ పనీర్ దొరికింది. నగరంలోని దాదాపు సగానికిపైగా చిన్నాచితకా హోటళ్లకు ఇక్కణ్నుంచే రోజూ సుమారు 5 వేల కిలోల పనీరు సరఫరా అవుతున్నట్లు అధికారులు గుర్తించారు. చుక్కపాలు లేకుండా కేవలం యూరియా, దుస్తులు ఉతికే డిటర్జంట్, పామాయిల్ వంటి వాటితో తయారుచేసిన పాలు వంటివి వాడి కృత్రిమ పనీర్ తయారు చేస్తున్నట్లు తదుపరి పరీక్షల్లో తేలింది. ఇలా తయారైన పాలతోనే పెరుగు, ఇతర పాల ఉత్పత్తులూ తయారు చేస్తున్నట్లు వెల్లడైంది.

**మాదకద్రవ్యాల కంటే ప్రమాదకరం: సజ్జనర్**

కల్తీ ఆహార పదార్థాల తయారీ వ్యవహారం మత్తుమందుల కంటే ప్రమాదకరంగా తయారైంది. మత్తుమందులు ఎవరో కొద్దిమందే తీసుకుని బాధితులవుతున్నారు. ఇప్పటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో బయట తినాల్సి వస్తుంది. ఇలా తిన్నవారు అనారోగ్యం పాలవుతున్నారు. దీనిపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అందుకే ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిని ఇకపై ఉపేక్షించం. పదేపదే ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పీడీ చట్టం ప్రయోగిస్తాం. కల్తీ ఆహారం తయారుచేసేవారు ఇకపై మానుకోవడం మంచిది. లేదంటే జైల్లో ఉండాల్సి వస్తుంది.

# పహల్గామ్ ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలిచివేసింది: ప్రధాని నరేంద్రమోదీ

**పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది**

**ఎక్స్ వేదికగా నివాళులర్పించిన ప్రధాని మోదీ**

**ప్రాణాలు కోల్పోయిన అమాయకులను ఎప్పటికీ మరిచిపోలేమన్న మోదీ**

పహల్గామ్ ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలిచివేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ విషాదాన్ని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి జరిగి నేటికి ఏడాది అయింది. ఈ నేపథ్యంలో దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన నివాళులర్పించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.గత సంవత్సరం ఇదే రోజున పహల్గామ్‌లో దారుణమైన ఉగ్రదాడి జరిగిందని, అమాయకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వారిని స్మరించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో తమ వారిని కోల్పోయిన కుటుంబాలకు, బంధువులకు ప్రధాని సానుభూతి వ్యక్తం చేశారు. దుఃఖంలో, సంకల్పంలో దేశం మొత్తం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు.భారత్ ఉగ్రవాదానికి ఎప్పటికీ తలవంచదని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల కుట్రలు ఎన్నటికీ సఫలం కావని పేర్కొన్నారు. కాగా, గత సంవత్సరం ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. హిందువులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । గురువారం । 23 । 2026



# వీజనన ధ్రువీకరణ పత్రానికి రూ.5000

**ఆర్డీఓ కార్యాలయం చుట్టూ 10 నెలలు తిరిగిన బాధితుడు**

**ఒక్కో పత్రానికి రూ.7500 డిమాండ్**

**చివరకు రూ.5వేల చొప్పున రూ.25 వేలకు ఒప్పందం**

**మన దునియా,నారాయణపేట: ఏప్రిల్ 22**

ఏసీబీకి చిక్కిన నారాయణపేట ఆర్డీఓ నారాయణపేట ఆర్డీఓ రాంచందర్ నాయక్ మంగళవారం తన కార్యాలయంలోనే నేరుగా రూ. 25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కారు. సాక్షాత్తు రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి పట్టుబడడంతో జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మహబూబ్‌నగర్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ కథనం ప్రకారం... ఊట్కూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి తనతో పాటు తన స్నేహితులకు సంబంధించి ఐదు జనన ధ్రువీకరణ పత్రాల కోసం గతేడాది జులైలో మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.వాటిని ఊట్కూర్ తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయానికి పంపించారు. దరఖాస్తుదారుడు వాటి కోసం ఆర్డీఓ కార్యాలయం చుట్టూ పదినెలలుగా తిరగాల్సి వచ్చింది. ఆరంభంలో ఒక్కో జనన ధ్రువీకరణ పత్రానికి రూ. 7500 చొప్పున లంచం డిమాండ్ చేసి..చివరకు రూ. 5వేల చొప్పున రూ. 25 వేలు చెల్లించాలని ఆర్డీఓ ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.వారి సూచన మేరకు.. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో బాధితుడు ఆర్డీఓ రాంచందర్‌కు రూ.25 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ అధ్వర్యంలో పట్టుకున్నారు. కాగా ఆర్డీఓ కార్యాలయంతో పాటు నారాయణపేట జిల్లా కేంద్రం బాబాకాలనీలోని ఆయన నివాసంలో సైతం తనిఖీలు చేశారు. నిందితుడిని అరెస్టచేసి హైదరాబాద్‌లోని నాంపల్లి ఏసీబీ కోర్టు మొదటి అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తామని తెలిపారు.



# ఒక్కరోజే ముగ్గురు అధికారుల అరెస్ట్

**లంచగొండి వ్యవస్థపై ఏసీబీ గట్టి దెబ్బ**

**మహిళా సీఐ, ఎస్సై, ఆర్డీవో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి అవినీతికి చెక్**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 22**

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఉక్కుపాదం మోపుతోంది. ప్రజల సేవ కోసం నియమితులైన కొందరు అధికారులు లంచాల కోసం చేతులు చాచడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా మంగళవారం ఒక్కరోజే ముగ్గురు అధికారులు వికారాబాద్ జిల్లాలో ఇద్దరు మహిళా పోలీస్ అధికారులు, నారాయణపేటలో ఒక ఆర్డీవో లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**వరకట్న కేసులో బెయిల్ కోసం లంచం డిమాండ్**

వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ సరోజ, ఎస్సై రాణి ఒక వరకట్న వేధింపుల కేసులో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి రూ. 60 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. తాండూరుకు చెందిన ఇర్షాద్ అనే వ్యక్తి నుంచి ముందుగా రూ. 20 వేల తీసుకున్న వారు, మిగిలిన డబ్బు కోసం పదేపదే ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.మంగళవారం బాధితుడి నుంచి మిగిలిన రూ. 20 వేల తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా వారిని పట్టుకున్నారు. ఈ ఘటనతో పోలీస్ శాఖలో అవినీతి నిర్మూలనపై మరోసారి చర్చ మొదలైంది.

**జనన ధ్రువీకరణ పత్రాల కోసం ఆర్డీవో లంచం**

ఇదే రోజు నారాయణపేట జిల్లాలో కూడా ఒక కీలక అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఊట్కూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి ఐదు జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే, పది నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగినా పని జరగకపోవడంతో, చివరకు ఒక్కో సర్టిఫికెట్‌కు రూ. 5 వేల చొప్పున మొత్తం రూ. 25 వేల లంచం ఇవ్వాల్సి వచ్చింది.బాధితుడు ఇచ్చిన సమాచారంతో ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలోని బృందం కార్యాలయంలోనే ఆర్డీవో రాంచందర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది.

**నెల రోజుల్లో 8 మంది పోలీసుల అరెస్ట్**

ఇటీవలి కాలంలో అవినీతి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, గత నెల రోజుల వ్యవధిలోనే ఏసీబీకి పట్టుబడిన పోలీసుల సంఖ్య 8కి చేరడం ఆందోళన కలిగిస్తోంది. సిరిసిల్ల, నిర్మల్, నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు హైదరాబాద్ విమానాశ్రయంలో కూడా అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఘటనలు చోటుచేసుకున్నాయి.

**నిజం న్యూస్: సమాజానికి సందేశం**

ఈ వరుస అరెస్టులు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి అవినీతి చేసిన వారెవ్వరైనా తప్పించుకోలేరు. ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే, చట్టం వారి పక్షాన నిలుస్తుందని ఈ ఘటనలు నిరూపిస్తున్నాయి. ప్రభుత్వ సేవలు ప్రజల హక్కు, లంచం కాదు అనే భావన సమాజంలో బలపడాల్సిన అవసరం ఉంది.ప్రజల నమ్మకాన్ని కాపాడటం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత. అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు కొనసాగితేనే పారదర్శక పాలన సాధ్యమవుతుంది.

# ఇంటర్మీడియట్ లో 989 మార్కులు సాధించిన పాలాజీ రక్షిత కు రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్)ఏప్రిల్:22.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రొటీగూడ గ్రామం రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గల్ఫ్ కమిటీ సభ్యుడు వర్కింగ్ ప్రెసిడెంట్ పాలజీ శ్రీనివాస్- మాలతీ దంపతుల కుమార్తె పాలజీ రక్షిత ఇంటర్మీడియట్‌లో 989 మార్కులు (98.9%) సాధించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపకులు సేపూరి గోపాల్ మాట్లాడుతూ పాలజీ రక్షిత 5వ తరగతి నుండి గురుకుల ఏంజేపి పాఠశాలలో విద్యను అభ్యసించి, అనంతరం గురుకుల (టీజీఆర్ జేసీ) హసన్‌పర్తి కళాశాలలో ఇంటర్మీడియట్‌ను పూర్తి చేసి ప్రభుత్వ కళాశాలలో చదివి ఈ స్థాయిలో అద్భుతమైన మార్కులు సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. గల్ఫ్‌లో కష్టపడుతున్న కార్మికుల పిల్లలు కూడా చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.పిల్లల భవిష్యత్తు కోసం విదేశాల్లో శ్రమిస్తున్న తల్లిదండ్రుల కృషి వృథా కాకుండా, విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సేపూరి గోపాల్ ,ఉప్పు సురేష్, పాలజీ శ్రీనివాస్, శివనూరి శ్రీనివాస్, ఉప్పు మల్లేశం, ఉప్పు రవి, జిల్లాపెల్లి మహేష్, కొల నరేష్, ఒడ్డెటి రమేష్, పాలజీ కృష్ణ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం ఐటిడిఏ నూతనాూరూ కొమురం నాగరావుకు తుడుందెబ్బ నాయకులు సన్మానం

**గిరిజన అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని తుడుందెబ్బ నాయకుల ఆశాభావం**

**సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తామని హామీ**

**ములుగు జిల్లా ఏప్రిల్ 22 మన దునియా**

ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపీవో కొమురం నాగరావు ని తుడుందెబ్బ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలిపారు గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన తీసుకోబోయే చర్యలు ప్రజలకు మేలు చేస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య వైద్యం రహదారులు తాగునీటి వంటి ప్రాథమిక సమస్యలు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని వివరించారు ముఖ్యంగా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఆశ్రమ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరచడం ఐటిడిఏ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం అత్యవసరమని కోరారు ూూూ కొమురం నాగరావు గారు స్పందిస్తూ గిరిజనుల అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు తాటి నీలాద్రి జిల్లా కోశాధికారి సోలం సురేష్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం పణికుమార్ ఉపాధ్యక్షులు కోరం సుధాకర్ చింత లక్ష్మణ్ స్వామి బొగ్గం శివకుమార్ పలక నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు



# కేసీఆర్ చేతిలో జీవన్‌రెడ్డి మోసపోక తప్పదు

**కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి**

**మన దునియా,నాగర్‌కర్నూల్: ఏప్రిల్ 22**



నమ్మించి మోసగించడం కేసీఆర్ నైజమని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. రావణుడి చేతిలో విభీషణుడు భంగపడ్డట్లు కేసీఆర్ చేతిలో జీవన్‌రెడ్డి మోసపోవడం ఖాయం అని పేర్కొన్నారు. ఆమనగల్లులో మంగళవారం ఎంపీ రవి విలేకరులతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రజా ఎన్నికల్లో ఓడి అధికారానికి దూరమైన కేసీఆర్ ఫామ్‌హౌసకే పరిమితమై విపక్షనేతగానూ విఫలమయ్యారని విమర్శించారు. ప్రతి ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తున్నారని,వచ్చే ఎన్నికలే ఆ పార్టీకి చివరి ఎన్నికలని జ్యోష్యం చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, ఓర్వలేక కేసీఆర్, ఆ పార్టీ నాయకులు విషం కక్కుతున్నారన్నారు. కేసీఆర్ ఎన్ని మాటలు మాట్లాడినా నష్టం లేదన్నారు. 42ఏళ్లు జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌లో అనేక పదవులు అనుభవించి పార్టీని వీడి కాంగ్రెస్ ను విమర్శించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు.తాను చెప్పినట్లు కాంగ్రెస్ వినలేదని పార్టీ వీడి 42ఏళ్ల వ్యక్తిగత ప్రతిష్టను జీవన్‌రెడ్డి దిగజార్చుకున్నారని అన్నారు. లెఫ్టిస్ట్ భావాలున్న జీవన్‌రెడ్డి వ్యక్తి పూజ, అధిపత్యం ఉండే బీఆర్ఎస్‌లో చేరడం దురదృష్టకరం అన్నారు. జీవన్‌రెడ్డి కాంగ్రెస్ గురించి ఎన్నిసార్లు విమర్శిస్తే తయన తనకు తానే తిట్టుకున్నట్టన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్‌కు ప్రజలే కొండంత బలం అని ఎంపీ రవి ధీమా వ్యక్తం చేశారు..

## డంపింగ్ యార్డ్కు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పాదయాత్ర

**ఏప్రిల్ 23నా ప్రజలకు పిలుపు**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**



హుజురాబాద్‌లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రేపు (ఏప్రిల్ 23) సాయంత్రం 4 గంటలకు పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ పాదయాత్రకు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పోతిరెడ్డి పేట నుంచి ప్రారంభమయ్యే ఈ పాదయాత్ర సిర్సపెల్లి మీదుగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగుతుందని తెలిపారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పరిసర ప్రాంతాల్లో పర్యావరణ కాలుష్యం తీవ్రంగా పెరిగే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులకు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.చెత్త నిల్వల కారణంగా భూగర్భ జలాలు కలుషితం కావడం, పంటలు నష్టపోవడం, పశువులకు ఇబ్బందులు తలెత్తడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ప్రజల ఆరోగ్యంపై కూడా దీని ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని హెచ్చరించారు.హుజురాబాద్‌తో పాటు జమ్మికుంట, వినవంక, కమలాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# హుజురాబాద్ సమీపంలో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్ట్‌పై నిరసనలు ఉధృతి

**రద్దు చేయాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్**

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**

హుజురాబాద్ పట్టణానికి సమీపంలోని సిర్సపల్లి గ్రామ శివారులో ప్రతిపాదించిన వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్ట్‌పై స్థానిక ప్రజలు, వివిధ సంఘాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని వేస్ట్ టు ఎనర్జీ వ్యతిరేక ఐక్య పోరాట అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది.గత నెల రోజులుగా కొనసాగుతున్న నిరసన దీక్షల్లో భాగంగా ఈరోజు కూడా వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తమ ఆందోళనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రాజెక్టు నిర్మాణం వల్ల చెత్తలోని రసాయనాలు భూమిలోకి చొచ్చుకుపోయి దాదాపు 25 కిలోమీటర్ల పరిధిలో భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో పంటలు దెబ్బతినడంతో పాటు ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశముందని పేర్కొన్నారు.అదేవిధంగా, చెత్తను కాల్చే ప్రక్రియలో విడుదలయ్యే డయాక్సిన్ వంటి విషవాయువులు గాలిని కలుషితం చేసి ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రమాదకర ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రాజెక్టును రద్దు చేయాలని, డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు దూరంగా తరలించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చందుపట్ల జనార్ధన్, చీకట్ల సమ్మయ్య, సందేల వెంకన్న, చిలుకమారి శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ప్రపంచ ప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత అక్టోబర్ విప్లవ మహా నాయకుడు లెనిన్ జయంతి




**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్:22.**

ప్రపంచ ప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత,అక్టోబర్ విప్లవ మహా నాయకుడు లెనిన్ జయంతి ఏప్రిల్ 22న జరుపుకుంటాము. 1870 ఏప్రిల్ 22న జన్మించిన లెనిన్ రష్యాలో విప్లవానికి నాయకత్వం వహించి మార్క్సిస్టు సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాడు. కార్మిక వర్గ హక్కుల కోసం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ప్రపంచవ్యాప్తంగా స్ఫూర్తినిస్తుంది.ఏటా ఏప్రిల్ 22న ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు అనుబంధ సంఘాలు లెనిన్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పిస్తూ ఆయన ఆశయాలను స్మరించుకుంటారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామంలో కామ్రేడ్ కొండగుర్ల లింగన్న ఇంటి ఆవరణలో పార్టీ శాఖ సమావేశంలో కామ్రేడ్ లెనిన్ చిత్ర పటానికి పూలమాలవేసి, నివాళులర్పించడం జరిగినది. కామ్రేడ్ కనికరపు అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, లెనిన్ కేవలం రష్యా నాయకుడు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా అణగారిన ప్రజల విముక్తి కోసం పోరాడిన గొప్ప విప్లవకారుడుగా చరిత్రలో నిలిచిపోయారని తెలియపరిచారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా నివాళులర్పించిన వారిలో కామ్రేడ్ కొండగుడ్ల లింగన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, ఎస్.కె అబ్దుల్లా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు, తొడసం గంగు పటేల్ టిఏజిఎస్ మండల కన్వీనర్, కామ్రేడ్ అంబటి లక్ష్మణ్ సిఐటియు నాయకులు, కే బుచ్చయ్య సిఐటియు సీనియర్ నాయకులు, వి చంద్రమౌళి,పి అంజన్న వ్యవసాయ కార్మిసంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్లను ప్రారంభిస్తున్న సర్పంచ్

**ములుగు జిల్లా ఏప్రిల్ 22 మన దునియా**



గోవిందరావుపేట మండలంలోని మచ్చాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతూ నూతనంగా మంజూరైన సిసి రోడ్లను ప్రారంభిస్తున్న సర్పంచ్ జంపాల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి గల్లీకి సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు అయ్యేలా చూస్తూ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడానికి అందరి సహాయ సహకారాలు తీసుకుంటూ పని చేస్తాను అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గణపాక సుధాకర్ మరియు వార్డు సభ్యులు తార మరియు ఊట్ల మోహన్ వేములపల్లి మల్లమ్మ వేములపల్లి కిట్ట స్వామి చెలుపురి మల్లయ్య ఓదెల సంజీవ మర్రి దేవక్క మరియు తదితరులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## నేడు సుప్రీంకోర్టులో 'ఓటుకు నోటు' కేసు విచారణ

**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 22.**



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసులో నేడు సుప్రీంకోర్టులో కీలక విచారణ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసిన పిటిషన్లపై ధర్మాసనం విచారణ చేపట్టనుంది. జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించనుంది. ఈరోజు సాయంత్రం 3:30 గంటలకు ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఈ కేసును అవినీతి నిరోధక చట్టం కింద విచారించడం సరికాదని, కేవలం ఎన్నికల చట్టాల నియమావళి కింద మాత్రమే పరిగణించాలని కోరుతూ రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. చట్టపరమైన సాంకేతిక అంశాలను ఆయన తన పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించారు. మరోవైపు ఈ కేసుతో తనకు సంబంధం లేదని, నిందితుల జాబితా నుంచి తన పేరును పూర్తిగా తొలగించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసిన ఈ రెండు పిటిషన్లలోని అంశాలు ఒకే కేసుకు సంబంధించినవి కావడంతో, ధర్మాసనం వీటిని కలిపి విచారించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఈ కేసులో నిందితులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది..

# ఐ కె పి కొనుగోలు కేంద్రాల ప్రారంభం





**రైతులకు న్యాయం చేయాలి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్, ఇల్లంతకుంట, వీణవంక, జమ్మికుంట మండలాల్లో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర అందేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, అనవసర కోతలు విధించకుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలని స్పష్టం చేశారు.మిల్లర్లు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, తేమ శాతం కొద్దిగా మార్పులు ఉన్నా రైతులకు అనుకూలంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.ధాన్యం రవాణా విషయంలో ఊూ ఆన్‌లైన్ విధానం కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఆ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మార్కెట్ యార్డులకు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని, తూకం, హమాలి, రవాణా, చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని ,బి ఆర్ ఎస్,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం, ఝాన్సీ రాణి,, మార్కెట్ డైరెక్టర్లు,ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 24 నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 22**




విద్యార్థులంతా సమ్మర్ హాలిడేస్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ లో ఒంటిపూట బడులు నడుస్తున్నాయి. అకడమిక్ కేలండర్ ప్రకారం... ఈ నెల 24 నుంచి వేసవి సెలవుల ను పాఠశాల విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది,ఈ సంవత్సరం మార్చి నెల మొదటి వారం నుంచే ఎండల తీవ్రత అధికంగా ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ముందుగానే ఈ వేసవి సెలవులను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తున్న ట్లు ప్రభుత్వం తెలిపింది. దీంతో విద్యార్థులకు ఏకంగా 48 రోజులపాటు సెలవులు లభించనున్నా యి. జూన్ 12 నుంచి స్కూళ్లు తిరిగి ప్రారంభం అవుతా యి. అంటే జూన్ 12 నుంచి 2026-2027 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. వేసవి సెలవులు ప్రకటించడంతో పిల్లల చదువుల కోసం పట్టణాల్లో ఉంటున్న వారు.. సొంతూరి ప్రయా ణానికి రెడీ అవుతున్నారు. ఎండల నేపథ్యంలో ముందుగానే సెలవులు ప్రకటించడం పట్ల విద్యా ర్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం చివరి రోజులోపు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించా లని, విద్యాశాఖ సూచిం చింది, మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని విద్యార్థులకు వివరించా లని తెలిపింది,వేసవి సెలవుల్లో పిల్లలు సముద్రం, నదులు, చెరువులు, సరస్సులు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్య వేక్షణ ఉండేలా చూడాలని పేర్కొంది.

# బడి ఆస్తులకు బాధ్యులు ఎవరు?

**తలలు పట్టుకుంటున్న హెడ్మాస్టర్లు**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 22**

ప్రభుత్వం ఈనెల 24 నుంచి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలకు వేసవి సెలవుల్ని ప్రకటించింది, ఈనెల 23న చివరి పని దినం సందర్భంగా 1నుంచి 9 తరగతులు చదువుతు న్న విద్యార్థుల ఫలితాలను ప్రకటించి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ప్రగతి పత్రాలను అందజేయాలి, జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండటంతో జూన్ 12 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది, ఈ నేపథ్యంలోనే వేసవి సెలవుల్లో బడి ఆస్తులు జాగ్రత్త అంటూ పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నవీన్ నికోలస్, డిఈవోల కు తాజాగా ఆదేశాలు జారీ చేశారు దీంతో పాఠశాలల, హెడ్మా స్టర్లు, ప్రిన్సిపాల్స్, కేజీబీవీ అధికారుల్లో గుబులు రేగుతోంది. బోధనేతర సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో పాఠ శాలల్లో ఆస్తులను కాపాడె దెలా? అని తలలు పట్టుకుంటున్నారు. వేసవి సెలవుల సందర్భంగా పాఠశాలల్లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో విలువైన వస్తువులు, పరికరాలను కాపాడడంపై ఆందోళన చెందుతున్నారు. సర్కారు బడుల్లోని అన్ని పరికరాలు, వస్తువులు సెలవు రోజుల్లో జాగ్రత్తగా ఉండేలా ప్రదానోపాధ్యా యులు బాధ్యత వహిం చేలా చర్యలు తీసుకోవా లని నవీన్ నికోలస్ తన ఉత్తర్వులు పేర్కొన్నారు. ఏ ఏ సామగ్రిని భద్రపరచా లనేది ఆయన తన ఉత్త ర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వం. నైట్ వాచ్ మెన్ నియామ కాలు చేపట్టలేదు దీనితో ఈ విలువైన పరికరాలు సెలవుల్లో ఎంత మేరకు భద్రంగా ఉంటాయన్నది ప్రశ్నార్థకం గా మారింది. గతంలో వేసవి సెలవు లప్పుడు మధ్యాహ్నం భోజనం బియ్యం చోరీ అయిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో విలువైన బోధనా పరికరాలను సైతం దొంగలు ఎత్తుకెళ్లారు. పలు చోట్ల ఉన్నత పాఠ శాలలు గ్రామ శివార్లలో ఉన్నాయి. ఇలాంటి చోట్ల చోరీలకు ఎక్కువ అవకాశం ఉంది.ఏ పాఠశాలల్లో సీసీ కెమెరాలు లేవు. కిటికీలు, తలుపులు బలంగా లేవు. ఇప్పటికే రెండు మూడు రోజులు వరుస సెలవులు వస్తే పాఠశాలల ఆవ రణ లో అసాంఘిక కార్యకలా పాలు సాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బడి ఆస్తులను కాపాడడం కష్టమేనని హెడ్ మాస్టర్లు వాపాతున్నారు. ప్రతీ పాఠశాలకు రాత్రి పూట కాపలాదారులను ప్రభుత్వమే నియమించా లని హెడ్మాస్టర్లు, ఉపాధ్యా యులు కోరుతున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ | గురువారం | 23 | 2026



# షాద్‌నగర్‌లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం





**షాద్‌నగర్ చౌరస్తాలో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం**
**షాద్ నగర్ బిజెపి నాయకుల ఆందోళన**

మన దునియా,షాద్ నగర్:ఏప్రిల్ 22

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, భారత ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ చంద్రరావు పిలుపు మేరకు షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ నేతలు ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ అందే బాబయ్య మాట్లాడుతూ, దేశానికి సేవలందిస్తున్న ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రజలు అలాంటి వ్యాఖ్యలను సమర్థించరని, భవిష్యత్తులో తగిన సమాధానం ఇస్తారని అన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ గుప్త మాట్లాడుతూ, దేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం దేశద్రోహానికి సమానం అని విమర్శించారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమం బీజేపీ పట్టణ కన్వీనర్ శ్రీనివాస్ చారి, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, కౌన్సిలర్ ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, మోహన్ సింగ్, మల్చుల మురళి, మంగ విజయ్, క్యామ మహేష్, అందేల్ సందీప్, బాల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, కాసోజు శివ తదితరులు పాల్గొన్నారు..

# వేసవి సెలవుల్లో ఊరికి వెళ్తున్నారా..? అయితే జాగ్రత్త..!

**చోరీలు, పిల్లల ఈత ప్రమాదాలపై మట్వాడ పోలీస్ స్టేషన్, వరంగల్ సిటీ పోలీసుల సూచనలు**

మన దునియా,వరంగల్:ఏప్రిల్ 22



వేసవి సెలవుల నేపథ్యంలో ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి స్వగ్రామాలకు లేదా విహారయాత్రలకు వెళ్తున్న సమయంలో చోరీలు జరిగే అవకాశాలు ఉన్నాయని మట్వాడ పోలీస్ స్టేషన్, వరంగల్ సిటీ పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇంటిని ఖాళీగా వదిలి వెళ్లే వారు నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని మొబైల్‌కు అనుసంధానం చేసుకోవడం ద్వారా ఇంటి పై నిఘా ఉంచవచ్చన్నారు. నమ్మకమైన పొరుగువారికి లేదా బంధువులకు ప్రయాణ వివరాలు తెలియజేసి, ఇంటిని పర్యవేక్షించమని కోరడం మంచిదని తెలిపారు.ఇంటి బయట రాత్రి సమయంలో లైట్లు వెలిగేలా ఆటోమేటిక్ టైమర్లు అమర్చుకోవడం, పోస్టులు లేదా పార్శిల్స్ పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం ద్వారా ఇంట్లో ఎవరూ లేరనే అనుమానం రాకుండా చూడవచ్చని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా పిల్లలు చెరువులు, కుంటలు, కాలువల వద్ద ఈత కొట్టేందుకు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తెలియని నీటిలో ఈత కొట్టడం ప్రమాదకరమని, పిల్లలను ఒంటరిగా నీటి వనరుల వద్దకు పంపకూడదని, ఎల్లప్పుడూ పెద్దల పర్యవేక్షణలో ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నప్పటికీ, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి ఈ సూచనలు పాటిస్తే చోరీలు మరియు ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

# యువతని స్కూల్ పిల్లల్ని ఉద్దేశించి అవగాహన కల్పిస్తు మాట్లాడుతున్న పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్

మన దునియా, వాజేడు ,ఏప్రిల్ 22

చంద్రుపట్ల పాఠశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై యువత విద్యార్థులకు పలు సూచనలు చేశారు 22: 04 :2026 రోజున ఎం పి యు పి ఎస్ చంద్రుపట్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంతోష్ గారి అధ్యక్షతన నిర్వహించిన పిటిఎం సమావేశానికి పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో ప్రమాదాలకు గురికాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేసవి సెలవులులో చెరువులు వాగులు, గోదావరి దగ్గరకు ఈత నేర్చుకోవడానికి వెళ్లి చాలామంది విద్యార్థులు చనిపోతున్నారు ఎవరైనా ఈత నేర్చుకోవాలని అనుకున్నప్పుడు పెద్దల పర్మిషన్ తీసుకొని పెద్దలతో కలిసి సెక్యూరిటీ బ్యాగ్ స్ వాటిని వాడి ఈత నేర్చుకోవాలని తల్లిదండ్రులకు చెప్పకుండా ఇటువంటి వాటి దగ్గరికి పోకూడదని అందుకోసం బాల్యం నుంచే పిల్లలకు మంచి అలవాట్లు అలవార్చుకుని అందుకు తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రత్యేకత శ్రద్ధ చూపాలని సూచించారు అదేవిధంగా సమావేశంలో విచ్చేసిన యువతను నిర్దేశిస్తూ వాహనాలు నడిపినప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తలకు హెల్మెట్ కంపల్సరీ పెట్టుకుని బయటికి వెళ్లాలని ప్రతి వెహికల్ కు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కంపల్సరిగా ఉండాలని అన్నారు రైతులు యువత ఇక్కడికే వెళ్తామని హెల్మెట్ ఎందుకులే అని నిర్లక్ష్యం చేయకుండా హెల్మెట్ ప్రతి చిన్న అవసరానికి కూడా వాహనంపై వెళ్లేటప్పుడు కంపల్సరీ వాడాలని అదేవిధంగా మద్యం తాగుతూ వాహనాలు నడపవద్దని సూచించారు టెన్త్ నుండి డిగ్రీ వరకు చదువుకున్న యువత ఆల్కహాల్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని ప్రభుత్వ ఉద్యోగాలకు గానీ ప్రైవేట్ కంపెనీలు త్వరలో ఏటూరు నాగారంలో నిర్వహిస్తున్న జాబు మేళకు గాని హాజరై ప్రవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకొని కుటుంబానికి ఆర్థికంగా ఆసరగా ఉండాలని మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుముల సంధ్యారాణి నవీన్ పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి నజీమ్ బాబా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గట్టి లలిత వార్డు సభ్యులు తొంగల ఉషారాణి పేరెంట్స్ బగుతు రాజేంద్రప్రసాద్ కవిరాజు యూత్ సభ్యులందరూ పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న



# కల్వల ప్రాజెక్ట్, తనుగుల చెక్ డ్యాం పునరుద్ధరణకు హామీ

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వొడితల ప్రణవ్**

మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం



హుజురాబాద్ నియోజకవర్గం,వీణవంక, జమ్మికుంట మండలాల రైతులకు కీలకంగా ఉన్న కల్వల ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని బుధవారం సచివాలయంలో కలిసి కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు.అలాగే గుంపుల,శంభునిపల్లి గ్రామాల పరిధిలోని తనుగుల చెక్ డ్యాం పునరుద్ధరణ పనులను కూడా వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తైతే ప్రాంత రైతులకు సాగు నీటి సమస్యలు తీరడంతో పాటు వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రణవ్ వివరించారు.ఈ విషయంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# శ్రీశైలం ఘాట్‌లో అదుపు తప్పిన బస్సులు..తప్పిన పెను ప్రమాదం

**లోయలోకి దూసుకెళ్లి బస్సు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు**
**రెయిలింగ్‌ను ఢీకొట్టి నిలిచిన మరో బస్సు**

మన దునియా,దోర్నాల:ఏప్రిల్ 22



మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుంచిదోర్నాల వైపు వస్తోంది. ఘాట్‌రోడ్డులో ఎదురొచ్చిన వాహనాలకు సైడిచ్చే క్రమంలో రోడ్డు మార్జిన్ దిగిం ది. అప్పటికే అక్కడ వర్షపు జల్లులుపడుతుండటంతోపాటు వేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఇనుప రిటైనింగ్ వాల్‌ను దాటి లోయలోకి దూసుకెళ్లింది. అందులో ఉన్న 30మంది భయాందోళనతో కేకలు వేశారు. అయితే, ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో వాటిని ఢీకొట్టి బస్సు నిలిచిపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అదే సమయంలో ఆ బస్సు వెనుకవస్తున్న ఇంద్ర బస్సు కూడా వేగం అదుపు కాక రోడ్డు పక్కన ఉన్న రక్షణ ఇనుప కమ్మీలను ఢీకొట్టి నిలిచిపోయింది. అందులో ఉన్న 12 మంది భయాందోళనకు గురయ్యారు.

# పాత కక్షలతో రగిలిన వంగపహాడ్.. ఇరువర్గాల మధ్య దాడులు...

**ఓ వర్గం ఇంట్లో లేని సమయం చూసి మరో వర్గం ఇంటిపై దాడి...**

మన దునియా,హసన్పర్తి,వంగపాడు: ఏప్రిల్ 22



హసన్పర్తి మండలం వంగపాడు గ్రామంలో పాత కక్షలు మళ్లీ రగిలి రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో ఓ కుటుంబం గాయపడి ఆసుపత్రికి తరలించగా, ఇళ్లూ, వాహనాలకు నష్టం జరిగింది.కర్రలు, బండలతో దాడి చేస్తూ కొందరు యువకులు ముస్కు రాజేంద్రప్రసాద్ అనే కుటుంబంపై పిడిగుద్దులతో కొడుతూ తీవ్రంగా గాయపరిచారు. గొడవ ఆపడానికి అడ్డుగా వచ్చిన మహిళలపై కూడా దాడి చేయడం తీవ్ర కలకలం రేపింది.దొమ్మరి కులానికి చెందిన పెద్దమనుషులు డబ్బులు తీసుకొని పంచాయితీ చేస్తున్నారని నిలదీయడంతో ఈ ఘటన చోటు చేరుకుంది.

# లైసెన్స్ లేకుండా టీవీఎస్ ఎక్స్‌ఎల్ నడిపితే చర్యలు: 140 వాహనాల సీజ్ - ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి

మన దునియా,కరీంనగర్ ఏప్రిల్ 22




కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా టీవీఎస్ఎక్సెల్ వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య మరియు సిబ్బంది నిఘా పెట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 140 వాహనాలను తాత్కాలికంగా నిర్బంధించి, ఎంవీ యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి హెచ్చరించారు. పట్టణంలో రహదారి భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ ఏసీపీ స్పష్టం చేశారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తీన్మార్ మల్లన్న సంఘీభావం!

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 22



తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యం లో బోడుప్పల్ డిపో వద్ద జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ఈరోజు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంఘీభావం తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం సాగే ఈ పోరాటంలో కార్మికులకు అండగా ఉంటానని, సమస్యలు తీరే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపా లని ఆయన కోరారు.

## ఆర్టీసీ సమ్మె సమయంలో హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు....ప్రజా రక్షణ, శాంతి భద్రతకే ప్రాధాన్యం :

**సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్**

**ఉద్యోగం కోసం వచ్చే డ్రైవర్లు, కండక్టర్లకు పూర్తి భద్రత**

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో సూర్యాపేట జిల్లా పరిధిలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా దాడులు, బెదిరింపులకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సమ్మె సమయంలో విధుల్లో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న ప్రైవేట్ డ్రైవర్లు, కండక్టర్లు, అలాగే బస్సుల యజమానులను లక్ష్యంగా చేసుకుని ఎవరైనా దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడడం, ఇళ్లపై దౌర్జన్యాలకు దిగడం వంటి ఘటనలను పోలీసులు అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి చర్యలు చట్ట విరుద్ధమని, ఇలాంటి సంఘటనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించారు.ప్రజలు ఎవరూ భయపడకుండా తమ విధులు నిర్వర్తించాలనీ, ఉద్యోగం కోసం వచ్చే వారికి పూర్తి రక్షణ కల్పిస్తామని పోలీసులు భరోసా ఇచ్చారు. ఎవరైనా బెదిరింపులు, దాడులకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్: 8712686026, డయల్ 100 కాల్ సమాచారం ఇవ్వాలని అని తెలిపారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం సిద్ధంగా ఉన్నారని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని ఎస్పి గారు తెలిపారు.

# రోజుకో కోడిగుడ్డు తింటున్నారా?.. మీ శరీరంలో జరిగే మార్పులివే!

కోడిగుడ్డును 'పోషకాల గని' అని పిలుస్తారు. తక్కువ ధరకు లభించడం, సులభంగా వండుకోవడానికి వీలుండటం, అన్నింటికంటే ముఖ్యంగా శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలను అందించడంలో దీనికి ఇదే సాటి. అయితే రోజూ కోడిగుడ్డు తినడం ఆరోగ్యానికి మంచిదేనా? కొలెస్ట్రాల్ పెరుగుతుందా? అనే సందేహాలు చాలా మందిలో ఉన్నాయి. ఈ అంశంపై నిపుణులు, అధ్యయనాలు ఏం చెబుతున్నాయో వివరంగా చూద్దాం. ప్రొటీన్ల పవర్‌హౌస్ ఒక పెద్ద కోడిగుడ్డులో దాదాపు 6-7 గ్రాముల అత్యున్నత నాణ్యత గల ప్రొటీన్ ఉంటుంది. శరీరం స్వయంగా తయారు చేసుకోలేని తొమ్మిది రకాల ఆవశ్యక అమైనో ఆమ్లాలు ఇందులో లభిస్తాయి. రోజూ గుడ్డు తినడం వల్ల కండరాల పటుత్వం పెరుగుతుంది. వ్యాయామం తర్వాత కండరాల పునరుద్ధరణకు ఇది బాగా తోడ్పడుతుంది. ఎక్కువ సేపు కడుపు నిండిన భావనను కలిగించి, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. అందుకే చురుకైన జీవనశైలి గడిపేవారికి, వృద్ధులకు ఇది ఒక చక్కటి అల్పాహారం. కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యం చాలా మంది గుడ్డు తినడానికి వెనుకాడేది కొలెస్ట్రాల్ భయంతోనే. గుడ్డు పచ్చసొనలో సుమారు 180-200 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. అయితే, ఆహారం ద్వారా తీసుకునే కొలెస్ట్రాల్, రక్తంలో ఉండే కొలెస్ట్రాల్‌ను నేరుగా పెంచుతుందని చెప్పలేమని అనేక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. హార్వర్డ్ వంటి సంస్థలు చేసిన పెద్ద అధ్యయనాల ప్రకారం ఆరోగ్యవంతులైన వ్యక్తులు రోజుకు ఒక గుడ్డు తినడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం పెరగదని తేలింది. గుడ్డులో సంతృప్త కొవ్వులు (ఞబతీఞవస ఖీఞం) తక్కువగా ఉండి, ఇతర ముఖ్యమైన పోషకాలు ఎక్కువగా ఉండటం ఇందుకు కారణం కావచ్చు.అయితే, ఇప్పటికే గుండె జబ్బులు, అధిక చెడు కొలెస్ట్రాల్, మధుమేహం లేదా స్ట్రోక్ చరిత్ర ఉన్నవారు రోజువారీగా కాకుండా వారానికి మూడు నుంచి నాలుగు గుడ్లకు పరిమితం చేయడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. వీరు తమ వైద్యుల సలహా తీసుకోవడం తప్పనిసరి.మెదడు, కళ్లకు మేలు గుడ్లలో 'కోలిన్' అనే పోషకం సమృద్ధిగా ఉంటుంది. ఇది మెదడు అభివృద్ధికి, జ్ఞాపకశక్తికి, కాలేయ పనితీరుకు చాలా కీలకం. నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. అందుకే గర్భిణులు, పాలిచ్చే తల్లులు, వృద్ధులు గుడ్డును ఆహారంలో చేర్చుకోవాలని సిఫార్సు చేస్తారు. పచ్చసొనలో ఉండే ల్యూటిన్, జియాజాంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు వయసు పెరగడం వల్ల వచ్చే కంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి.కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు ఎలా తినాలి?: గుడ్డును నూనెలో వేయించి తినడం కంటే ఉడకబెట్టి (బాయిల్డ్), ఆవిరిపై ఉడికించి (పోచ్డ్) లేదా అతి తక్కువ నూనెతో స్క్రాంబుల్డ్ ఎగ్స్ రూపంలో తీసుకోవడం ఆరోగ్యకరం.అలర్జీలు: కొందరిలో, ముఖ్యంగా పిల్లలలో గుడ్డు అలర్జీలు సాధారణం. అలాంటి వారు గుడ్డుకు పూర్తిగా దూరంగా ఉండాలి.

భద్రత: పచ్చి లేదా సరిగా ఉడకని గుడ్లలో సాల్మోనెల్లా అనే బ్యాక్టీరియా ఉండే ప్రమాదం ఉంది. అందుకే, ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, వృద్ధుల కోసం గుడ్డులోని పచ్చ, తెల్ల సొనలు గట్టిపడే వరకు ఉడికించడం సురక్షితం.మొత్తం మీద ఆరోగ్యవంతులైన వ్యక్తులు రోజుకు ఒక పూర్తి గుడ్డును తమ సమతులాహారంలో భాగంగా చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. మీ ఆరోగ్య పరిస్థితిపై ఏవైనా సందేహాలుంటే మాత్రం, ఆహార ప్రణాళికలో మార్పులు చేసుకునే ముందు వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం.

# భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు : టిటిడి ఈవో శ్రీ ఎం. రవిచంద్ర





**పిఏసి-1, ఆస్థాన మండపాల ఆధునీకరణ**

**శ్రీవారి సేవ వ్యవస్థ బలోపేతం**

**భక్తుల అభిప్రాయాలతో సేవల మెరుగుదల**

మన దునియా,తిరుపతి,ఏప్రిల్ 22

శ్రీవారి దర్శనార్థం తిరుమల, తిరుపతికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని టిటిడి ఈవో శ్రీ ఎం. రవిచంద్ర అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు.ప్రతిరోజూ వేలాదిగా వచ్చే భక్తులకు ప్రస్తుత వసతి సదుపాయాలు సరిపోవడం లేదని, వాటిని విస్తరించేందుకు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా తిరుపతిలో వసతి సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో మాడవీధులు, ఆలయ పరిసరాలు మరియు ముఖ్య ప్రదేశాల్లో నిరంతరం నీటి పిచికారీ చేయాలని ఆదేశించారు.భక్తుల నుండి అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవలను మరింత మెరుగుపరచాలని చెప్పారు. అన్ని ఆలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు.తిరుమలలో నెయ్యి నిల్వ ట్యాంకులు, ముడి సరుకుల గోదాముల సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త గోదాములు నిర్మించాలని, పెండింగ్ వ్యర్థాలను త్వరగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఏసి-1, ఆస్థాన మండపాలను ఆధునికీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.శ్రీవారి సేవ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ఇతర ఆలయాలకు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సిపిఆర్వో డా. టి.రవికి సూచించారు. భవిష్యత్తులో వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ నిపుణుల సేవలను వినియోగించుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.ఈ సమావేశంలో టిటిడి కళ్యాణ మండపాల నిర్వహణ, ఎస్వీబీసీ, స్విమ్స్, ఎఫ్ ఎం ఎస్, వసతి గృహాలు, ఎస్ ఎస్ డి, ఎస్ ఈ డీ, శ్రీవాణి దర్శనం టికెట్ల జారీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీ వి.వీరబ్రహ్మం, డా.ఎం.శరత్, సివిఎస్వో శ్రీ కె.వి.మురళీకృష్ణ, సీఈ శ్రీ టి వి సత్యనారాయణ, అడిషనల్ ఎఫ్.ఏ.సి.ఏ.వో శ్రీ రవిప్రసాద్, ఇంఛార్జి లా ఆఫీసర్ శ్రీ వెంకట సుబ్బానాయుడు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన టీఆర్పీ జనగామ జిల్లా నాయకులు!





**అధికార మదంతో కార్మికుల పొట్ట కొడుతున్న రెడ్డి ప్రభుత్వం.. తన పతనానికి తానే గోరీ కట్టుకుంటోంది.!**

**ఖజానా నింపే కార్మికుడికి కన్నీళ్లు మిగిల్చే ప్రభుత్వం.. ప్రజాస్వామ్యానికే ఒక మచ్చ..!**

**ప్రజా సేవకులను బానిసలుగా చూసే పాలకులకు.. రాజ్యాధికార పార్టీ బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి..!**

**కార్మికుల వెనుక టీఆర్పీ అండగా ఉంది, అడుగులో అడుగేసి పోరాడుతుంది.!**

మన దునియా,జనగామ జిల్లా: ఏప్రిల్ 22

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తన సంపూర్ణ మద్దతును ప్రకటించింది. జనగామ డిపో వద్ద కొనసాగుతున్న కార్మికుల నిరసనలో పార్టీ జిల్లా నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అదేవిధంగా జనగామ డిపో వద్ద జరిగిన సమ్మెలో జిల్లా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్మికులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం దురదృష్టకరమని విమర్శించారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, ఇందులో టీఆర్పీపార్టీ ఎప్పుడూ ముందుండి నడిపిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి, తక్షణమే కార్మికులతో చర్చలు జరపాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి కార్మికుడికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు మరియు యూత్ నియోజకవర్గ అధ్యక్షులు బోడా రమేష్, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్, జలీల్ పాషా,అంజత్ పాషా, పాషా మరియు ఆర్టీసీ కార్మికులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్ మెయింటెయినర్ల కెరీర్ ప్రగతి మరియు టెక్నికల్ హోదాపై ప్రత్యేక డిమాండ్:

**"టెక్నికల్ కేడర్ గుర్తింపు మరియు ఐదు స్థాయిల ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు" చేయాలి**

మన దునియా కాజీపేట్ ఏప్రిల్ 22

ప్రస్తుతం రైల్వేలో ట్రాక్ మెయింటెయినర్ల పనితీరు కేవలం శారీరక శ్రమతో కూడుకున్నది మాత్రమే కాకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడి ఉంది. అందువల్ల ఈ క్రింది మార్పులను తక్షణమే అమలు చేయాలి టెక్నికల్ కేడర్ గుర్తింపు: ట్రాక్ మెయింటెయినర్లను 'జనరల్ కేడర్' నుండి తొలగించి, 'టెక్నికల్ కేడర్' గా గుర్తించాలి. దీనివల్ల వారికి సాంకేతిక సిబ్బందికి అందే అన్ని ప్రయోజనాలు చేకూరుతాయి.ప్రారంభ గ్రేడ్ పే సవరణ: పనిలో ఉన్న రిస్క్ మరియు నైపుణ్యాన్ని బట్టి, ప్రారంభ గ్రేడ్ పేను ప్రస్తుతం ఉన్న1800 నుండి1900 కు పెంచాలి.ఐదు స్థాయిల ప్రమోషన్ ఛానల్: ట్రాక్ మెయింటెయినర్లు తమ కెరీర్‌లో కనీసం ఐదు పదోన్నతులు పొందేలా స్పష్టమైన ఛానల్‌ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల వారు కేవలం ఒకే హోదాలో రిటైర్ కాకుండా ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# లక్నోపై రాజస్థాన్ ఘన విజయం.. పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి 'రాయల్స్'

**సొంత మైదానంలో 40 పరుగుల తేడాతో ఓడిపోయిన లక్నో**

**తొలుత బ్యాటింగ్ చేసి 159 పరుగులు చేసిన రాజస్థాన్**

**119 పరుగులకే కుప్పకూలిన లక్నో సూపర్ జెయింట్స్**

రాజస్థాన్ రాయల్స్ చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ తన సొంత మైదానంలో ఓటమి చవిచూసింది. ఐపీఎల్ 2026లో భాగంగా లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి ఏక్నా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 40 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేయగా, 160 పరుగుల లక్ష్యంతో క్రీజులోకి దిగిన లక్నో 18 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌట్ అయింది. లక్నో చివరలో 15 పరుగుల తేడాలో ఐదు వికెట్లను కోల్పోయింది.లక్నో సూపర్ జెయింట్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులు చేసింది. చివరి ఓవర్‌లో లక్నో బౌలర్ మయాంక్ అగర్వాల్ ఏకంగా 20 పరుగులు ఇచ్చాడు. దీనితో రాజస్థాన్ స్కోర్ 150 దాటింది.ప్రారంభంలో దూకుడు మీదున్న జైశ్వాల్‌ను మహమ్మద్ షమీ పెవిలియన్‌కు పంపించాడు. మూడో ఓవర్ వేసిన షమీ వరుస బంతుల్లో జైశ్వాల్, ధ్రువ్ జురెల్‌లను ఔట్ చేశాడు. దీంతో రాజస్థాన్ ఆట నెమ్మదించింది. షమీ, ప్రిన్స్ యాదవ్, మోహ్సిన్ ఖాన్ తలా రెండు వికెట్లు తీశారు. రాజస్థాన్ ఆటగాళ్లలో రవీంద్ర జడెజా (43), జైస్వాల్ (22), హెట్మెయర్ (22) శివమ్ దుబే (19) పరుగులు చేశారు.ఆ తర్వాత ఛేదన ప్రారంభించిన లక్నో మొదటి రెండు ఓవర్లలోనే కీలక రెండు వికెట్లను కోల్పోయింది. నాంద్రే బర్గర్ బౌలింగ్‌లో రిషబ్ పంత్ డకౌట్‌గా వెనుదిరిగాడు. లక్నో ఆటగాళ్లలో మిచెల్ మార్ష్ 41 బంతుల్లో 55 పరుగులు చేసి రాణించాడు. మిగిలిన వారు ఎవరూ ఉత్తమ ప్రదర్శన కనబరచలేదు. జోఫ్రా ఆర్చర్ 3, బ్రిజేష్ శర్మ, నాంద్రే బర్గర్ రెండేసి వికెట్ల చొప్పున తీసుకున్నారు.పంజాబ్ కింగ్స్ ఆరు మ్యాచ్‌లకు గాను ఐదింట గెలిచి 11 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటి వరకు 4 పాయింట్లతో బెంగళూరు, హైదరాబాద్, రాజస్థాన్ రెండు, మూడు, నాలుగో స్థానాల్లో ఉన్నాయి. లక్నోపై విజయం సాధించడంతో మొత్తం పది పాయింట్లు సాధించిన రాజస్థాన్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.



# ఒంటరి పోరాటం చేసిన జడేజా.. లక్నో ముందు మోస్తరు లక్ష్యం



**లక్నోతో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ స్కోరు 159/6**

**కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్న లక్నో బౌలర్లు**

**ఆరంభంలోనే వికెట్లు తీసి ఒత్తిడి పెంచిన షమీ, మోహ్‌సిన్**

**చివర్లో మెరిసిన రవీంద్ర జడేజా.. 29 బంతుల్లో 43 పరుగులు**

ఐపీఎల్ 2026లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు అద్భుతంగా రాణించారు. లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఈ పోరులో రాజస్థాన్ రాయల్స్‌ను 6 వికెట్ల నష్టానికి 159 పరుగులకే కట్టడి చేశారు. రవీంద్ర జడేజా (43 నాటౌట్) ఒంటరి పోరాటం చేయడంతో రాజస్థాన్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది.అంతకుముందు టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ బౌలర్లు ఆరంభం నుంచే చెలరేగారు. ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే మహమ్మద్ షమీ వరుస బంతుల్లో రెండు వికెట్లు తీసి రాజస్థాన్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. ఆ తర్వాతి ఓవర్లోనే మోహ్‌సిన్ ఖాన్ కూడా వికెట్ పడగొట్టడంతో రాజస్థాన్ తీవ్ర ఒత్తిడిలో పడింది.ఆ తర్వాత కూడా లక్నో బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ రాజస్థాన్ బ్యాటర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ఒక దశలో రాజస్థాన్ తక్కువ స్కోరుకే పరిమితమయ్యేలా కనిపించింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 29 బంతుల్లో 43 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ముఖ్యంగా మయాంక్ యాదవ్ వేసిన చివరి ఓవర్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో ఏకంగా 20 పరుగులు రాబట్టాడు. జడేజా మెరుపులతో రాజస్థాన్ రాయల్స్ పోరాడటానికి వీలైన స్కోరును బోర్డుపై ఉంచగలిగింది.

# టాస్ గెలిచిన లక్నో.. మొదట బ్యాటింగ్ చేయనున్న రాజస్థాన్

**రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన లక్నో**

**మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించిన కెప్టెన్ రిషభ్ పంత్**

**రెండు మార్పులతో బరిలోకి దిగుతున్న లక్నో సూపర్ జెయింట్స్**

**టాస్ ఓడిపోవాలని అనుకున్నానన్న రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్**

**పిచ్ నెమ్మదిస్తుందనే ఉద్దేశంతో మొదట బ్యాటింగ్ చేయాలనుకున్నామని వెల్లడి**

ఐపీఎల్ 2026లో భాగంగా రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరుగుతున్న కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో రియాన్ పరాగ్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేయనుంది. టాస్ వద్ద ఇరు జట్ల కెప్టెన్లు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.టాస్ గెలిచిన అనంతరం రిషభ్ పంత్ మాట్లాడుతూ.. "గత కొన్ని మ్యాచ్‌లు మాకు సవాలుగా నిలిచాయి. అయితే సవాళ్లను మేము ఇష్టపడతాం. తిరిగి పుంజుకోవడానికి ప్రయత్నిస్తాం. ఈ పరిస్థితులకు అలవాటు పడుతున్నాం" అని అన్నాడు. జట్టులో రెండు మార్పులు చేసినట్లు పంత్ తెలిపాడు. అవేశ్ ఖాన్ స్థానంలో మయాంక్ యాదవ్, మరో బౌలర్ స్థానంలో రాఠీ జట్టులోకి వచ్చారని తెలిపాడు. స్టార్ ప్లేయర్ నికోలస్ పూరన్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని, అతడికి మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశాడు.మరోవైపు టాస్ ఓడిపోవడంపై రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ సరదాగా స్పందించాడు. "నిజానికి నేను టాస్ ఓడిపోవాలనే ప్రయత్నించాను. ఎందుకంటే ఏం ఎంచుకోవాలో నాకు చాలా గందరగోళంగా ఉంది. ఆ పనిని విజయవంతంగా పూర్తి చేశాను" అని నవ్వుతూ వ్యాఖ్యానించాడు. పిచ్ పరిస్థితులపై తన వ్యూహాన్ని వివరిస్తూ, "ఇక్కడ రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ నెమ్మదిస్తోంది. అదే మళ్లీ జరగాలని మేము ఆశిస్తున్నాం" అని అన్నాడు. తమ జట్టులో ఎలాంటి మార్పులు లేవని పరాగ్ పేర్కొన్నాడు.


జట్ల వివరాలు:

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్ (కెప్టెన్), షిమ్రాన్ హెట్మెయర్, డొనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, రవి బిష్ణోయ్, నాంద్రే బర్గర్, బ్రిజేష్ శర్మ.లక్నో సూపర్ జెయింట్స్: మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్రమ్, రిషభ్ పంత్ (కెప్టెన్, వికెట్ కీపర్), ఆయుష్ బదోని, నికోలస్ పూరన్, ముకుల్ చౌదరి, దిగ్వేశ్ రాఠీ, మహ్మద్ షమీ, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, మొహ్సిన్ ఖాన్.




# నా ప్లాన్ అదే.. సెంచరీ సీక్రెట్ చెప్పిన అభిషేక్ శర్మ

ఢిల్లీ క్యాపిటల్స్‌పై 135 పరుగులతో అజేయంగా నిలిచి సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మ, తన విధ్వంసకర ఇన్నింగ్స్ వెనుక ఉన్న ప్రణాళికను వెల్లడించాడు. ఇది కేవలం బాదుడు మాత్రమే కాదని... ఓపిక, గేమ్ అవగాహన, సరైన మ్యాచ్‌అప్‌లను లక్ష్యంగా చేసుకుని ఆడిన వ్యూహాత్మక ఇన్నింగ్స్ అని స్పష్టం చేశాడు. అభిషేక్ శర్మ అద్భుత శతకం సాయంతో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బౌలింగ్‌లోనూ అద్భుతంగా రాణించి, వరుసగా మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.ఈ మ్యాచ్ అనంతరం అభిషేక్ శర్మ మాట్లాడుతూ... "ఈ ఇన్నింగ్స్ కోసం చాలా కాలంగా సన్నద్ధమవుతున్నాను. టాప్-3 బ్యాటర్లలో ఒకరు చివరి వరకు క్రీజులో ఉండాలనేది మా ప్రణాళిక. ముఖ్యంగా నేను రెండో స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ వరకు ఆడాలని మా బ్యాటింగ్ కోచ్ ఫ్రాంకీతో చర్చించాను. చాలాకాలంగా అది సాధ్యం కాలేదు. కానీ, ఈసారి ఎలాగైనా సాధించాలని అనుకున్నా" అని వివరించాడు.గేమ్ ప్లాన్‌ను మరింత వివరిస్తూ... "పిచ్‌పై ప్రతీ బంతిని బలంగా బాదడం కష్టమని నాకు అర్థమైంది. అందుకే సరైన మ్యాచ్‌అప్‌ల కోసం ఓపికగా ఎదురుచూశాను. మొదటి స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ సమయంలో కోచ్ వచ్చినప్పుడు కూడా ఇదే ప్రణాళికను కొనసాగించాలని నిర్ణయించుకున్నాం. నా వ్యూహం ఫలించింది" అని తెలిపాడు.ముఖ్యంగా పవర్‌ప్లేలో స్పిన్నర్లను ఎదుర్కోవడంపై తన వ్యూహాన్ని స్పష్టం చేశాడు. "పవర్‌ప్లేలో స్పిన్నర్లు బౌలింగ్‌కు వస్తే, వారిపై ఆధిపత్యం చెలాయించి ఒత్తిడి పెంచడమే నా ప్లాన్. అది బంతి స్పిన్ అయినా, ఆగినా నా ప్రణాళిక మారదు" అని అన్నాడు. భాగస్వామ్యాల గురించి మాట్లాడుతూ... "నాతో పాటు ఎవరు బ్యాటింగ్ చేస్తున్నా, ఓవర్ తొలి రెండు, మూడు బంతుల్లో బౌండరీ వస్తే ఆ ఓవర్‌ను భారీగా మలచడానికి ప్రయత్నిస్తాం. ఇది ప్రత్యర్థి బౌలర్‌పై ఒత్తిడిని పెంచుతుంది" అని తన ఆలోచనా విధానాన్ని పంచుకున్నాడు.



మన దునియా
RNI Number TTITTI/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

## బెల్లంకొండ ఇంట పెళ్లి బాజాలు.. మెగాస్టార్‌కు పెళ్లి పత్రిక అందజేసిన సాయి శ్రీనివాస్



త్వరలో పెళ్లి పీటలెక్కనున్న హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్

అధికారికంగా మొదలైన వివాహ కార్యక్రమాలు

తండ్రితో కలిసి చిరంజీవిని ఆహ్వానించిన శ్రీనివాస్

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆహ్వాన ఫొటోలు

టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. గత కొంతకాలంగా ఆయన పెళ్లిపై వస్తున్న వార్తలకు తెరదించుతూ, వివాహ వేడుకలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పెళ్లి శుభలేఖను మెగాస్టార్ చిరంజీవికి అందజేసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఇవాళ సాయి శ్రీనివాస్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేశ్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి నివాసానికి వెళ్లారు. తమ కుటుంబ వేడుకకు తప్పకుండా హాజరు కావాలని మెగాస్టార్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరంజీవి కాబోయే వరుడు సాయి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ ఆత్మీయ కలయికకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు, నెటిజన్లు `#SreenivasaKalyanam` అనే హ్యాష్‌ట్యాగ్‌తో కొత్త జంటకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ వివాహ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బెల్లంకొండ సురేశ్ భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పెళ్లికి టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరుకానున్నారని సమాచారం.

## అందుకే స్టార్ హీరోలు తమ కూతుళ్లను సినిమాల్లోకి పంపరు: జేడీ చక్రవర్తి

సినీ పరిశ్రమలో చేదు నిజాలను బయటపెట్టిన జేడీ చక్రవర్తి

ఇండస్ట్రీలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయని వెల్లడి

ఇక్కడి పరిస్థితుల కారణంగానే స్టార్ హీరోలు తమ కూతుళ్లను సినిమాల్లోకి పంపించరని వ్యాఖ్య

ఎప్పుడూ ముక్కుసూటిగా మాట్లాడే సినీ నటుడు జేడీ చక్రవర్తి, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తెలుగు సినీ పరిశ్రమలోని కొన్ని చేదు నిజాలను బయటపెట్టారు. ముఖ్యంగా నటీమణులకు ఎదురయ్యే సవాళ్లు, అగ్ర హీరోల ఆలోచనా దృక్పథంపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఇండస్ట్రీలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయని, కానీ అవి బయటి ప్రపంచానికి తెలియవని జేడీ పేర్కొన్నారు. తెలిసిన వారు కూడా భయం వల్ల నోరు విప్పరని చెప్పారు. అగ్ర హీరోలు తమ కూతుళ్లను వెండితెరపై చూడటానికి ఎందుకు వెనకాడుతారనే ప్రశ్నపై స్పందిస్తూ... ఇక్కడ ఉండే పరిస్థితులు, ఆడపిల్లల పట్ల ఉండే ధోరణే దానికి ప్రధాన కారణమని అన్నారు. ఇతర భాషల నటీమణులకు ఇచ్చే ప్రాధాన్యత మన తెలుగు అమ్మాయిలకు దక్కడం లేదని, ప్రతిభ ఉన్నా కొన్ని అలిఖిత నిబంధనలు వారిని అడ్డుకుంటున్నాయని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ కూడా తన భర్త తమ కుమార్తెను సినిమాల్లోకి పంపడానికి ఇష్టపడలేదని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.





## జూబ్లీహిల్స్‌లో రూ.80 కోట్ల భవంతి.. గృహప్రవేశానికి అల్లు అర్జున్ ఏర్పాట్లు

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో బన్నీ రూ.80 కోట్ల విలువైన కొత్త ఇంటి నిర్మాణం

త్వరలో కుటుంబంతో కలిసి గృహప్రవేశ వేడుకకు ఏర్పాట్లు

అట్లీ దర్శకత్వంలో దీపికా పదుకొణెతో కలిసి 'రాకా' అనే సినిమా

లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో మరో ప్రాజెక్ట్

పాన్ ఇండియా సినిమాల కోసం ముంబైలో తాత్కాలిక నివాసం

'పుష్ప 2' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ ఫుల్ జోష్‌లో ఉన్నారు. తాజాగా ఆయన హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో సుమారు రూ.80 కోట్ల విలువైన ఒక విలాసవంతమైన భవంతిని నిర్మించుకున్నారు. త్వరలోనే తన కుటుంబంతో కలిసి ఈ కొత్త ఇంట్లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. దాదాపు 4,000 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ గ్రాండ్ హౌస్‌లోకి అల్లు అర్జున్ తన భార్య స్నేహారెడ్డి, పిల్లలు అయాన్, అర్హ, ఇతర కుటుంబసభ్యులతో కలిసి మారనున్నారు. ఈ ఏడాదిలోనే వైభవంగా గృహప్రవేశ వేడుకను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే.. తన పాన్ ఇండియా ప్రాజెక్టుల కోసం అల్లు అర్జున్ ముంబైలోనూ తన బేస్ ఏర్పాటు చేసుకుంటున్నారు. అక్కడి జుహు తారా రోడ్‌లో నెలకి రూ.16 లక్షల అద్దెతో ఒక అపార్ట్‌మెంట్‌ను తాత్కాలికంగా తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికొస్తే, అల్లు అర్జున్ వరుసగా భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టారు. ప్రముఖ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో 'రాకా' అనే సినిమాలో నటించనున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెతో ఆయన తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం విశేషం. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. గుండుతో, రగ్గడ్ లుక్‌లో, ముఖానికి తోడేలు పంజా అడ్డుగా ఉన్న పోస్టర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టుతో పాటు సంచలన దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో 'ఆా23' అనే వర్కింగ్ టైటిల్‌తో మరో సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. వీటన్నింటితో పాటు తన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన 'పుష్ప' ఫ్రాంచైజీలో మూడో భాగం 'పుష్ప 3'లో కూడా నటించనున్నట్టు ధ్రువీకరించారు. మొత్తంగా వ్యక్తిగత జీవితంలో కొత్త ఇంటి ఆనందం, కెరీర్‌లో వరుస పాన్ ఇండియా ప్రాజెక్టులతో అల్లు అర్జున్ ఫుల్ స్వింగ్‌లో

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com